# BBC LEARNING ENGLISH

# Essential English Conversation

## ఆహారం : వివిధ సమయాల్లో తీసుకునే ఆహారం

**కల్యాణి**

హలో! బాగున్నారా? Essential English Conversation లకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. వివిధ సమయాల్లో తీసుకునే ఆహారం గురించి మాట్లాడ్డం ఎలాగో ఇప్పుడు నేర్చుకుందురు గాని.

ఇదిగో ... వీరిద్దరూ ఏం మాట్లాడుకుంటున్నారో ఒకసారి విని చూడండి.

**Phil**
*Hi Sian. What do you eat for breakfast?*

**Sian**
*I usually eat porridge for breakfast. What about you?*

**Phil**
*I always eat fruit.*

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి ... మొట్టమొదటా Sian ఉదయాన ఏ ఆహారం తీసుకుందని, అంటే 'breakfast' ఏం చేసిందని Phil అడిగాడు. విని మీరూ అనండి.

*What do you eat for breakfast?*

కల్యాణి

మధ్యాహ్నం ఏం ఆహారం తీసుకున్నావనీ, అంటే 'lunch'లో ఏం తిన్నావనీ, ఇంకా రాత్రి భోజనం 'dinner'లో ఏం తిన్నావనీ కూడా అడగొచ్చు.

*What do you eat for lunch?*

*What do you eat for dinner?*

కల్యాణి

Sian, తను సాధారణంగా, 'usually' – అంబలి, 'porridge' తింటూ ఉంటానని చెప్పింది. విని మీరూ అనండి.


© British Broadcasting Corporation 2018

*I usually eat porridge for breakfast.*

కల్యాణి

మీరు ఎంత తరుచుగా తీసుకుంటారో చెప్పేందుకు -నిత్యం 'always' అని గానీ, అప్పుడప్పుడూ 'sometimes' అని గానీ వాడొచ్చు.

*I always eat porridge for breakfast.*

*I sometimes eat porridge for breakfast.*

కల్యాణి

తరువాత ఆమె Phil ని అదే ప్రశ్న అడిగింది, అలా అడిగేందుకు,'నీ సంగతేమిటి?' 'What about you?' అని అడగొచ్చు. విని మీరూ అనండి.

*What about you?*

కల్యాణి

Phil said that he always 'always' eats fruit 'fruit' for breakfast.

*I always eat fruit.*

**కల్యాణి**

ఇదిగో ఇక్కడ వీళ్లు కూడా ఇష్టమైన ఆహారం గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

'fish stew' చేపల జావని 'lunch' **లో** తీసుకున్నానని Rob చెప్తే, Nicole కోడిమాంసం 'chicken'**తో** అన్నం 'rice' తిన్నానని చెప్పింది.

*Hi Rob. What do you eat for lunch?*
*I usually eat fish stew for lunch. How about you?*
*I usually eat chicken and rice.*
Heather గొర్రెమాంసం 'lamb'ని 'dinner'లో తీసుకున్నానని చెప్పింది, Nick కూరగాయలు 'vegetables' తిన్నానని చెప్పాడు.

*Hi Heather! What do you eat for dinner?*
*I always eat lamb for dinner. What about you?*
*I usually eat vegetables.*

**కల్యాణి**

సరే, మళ్లీ చేసి చూద్దామా? ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విన్నాక మీరూ అనండి.


© British Broadcasting Corporation 2018

*What do you eat for breakfast?*
*I usually eat porridge for breakfast.*
*What about you?*
*I always eat fruit*

**కల్యాణి**

సరే, ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

*మీరు ఉదయాన్న ఏం ఆహారం తీసుకుంటారు?*

*What do you eat for breakfast?*

*నేను ఉదయాన్న సాధారణంగా అంబలి తింటాను.*

*I usually eat porridge for breakfast.*

*మరి మీసంగతేమిటి?*

*What about you?*

*నేను ఉదయాన్న ఎప్పుడూ పళ్లే తింటాను*

*I always eat fruit*

**కల్యాణి**

Fantastic – ఇంగ్లీష్‌లో ఇష్టమైన ఆహారం గురించి ఎలా మాట్లాడాలో ఇప్పుడు మీకు తెలిసింది కదా. మరి Phil ప్రశ్నకు జవాబివ్వండి.

*What do you eat for breakfast?*

*I always eat fruit*

**కల్యాణి**

Great, ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబులు సరి చూసుకోండి.

**Phil**
*Hi Sian. What do you eat for breakfast?*

**Sian**
*I usually eat porridge for breakfast. What about you?*

**Phil**
*I always eat fruit.*


© British Broadcasting Corporation 2018

**కల్యాణి**

Well done! భలే చక్కగా చేశారే. ఇప్పుడు వివిధ సమయాల్లో తీసుకునే ఆహారం గురించి ఇంగ్లీష్‌లో చెప్పగలరూ, ఎదుటి వారిని కనుక్కోగలరు.   ఇక మిత్రులతో కలిసి ఈ ఇంగ్లీష్ అభ్యాసం చేస్తూ ఉండండి. మరిన్ని విషయాల్ని తెలుసుకోడానికి Essential English Conversation లలో మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2018